**వే**పచెట్టు నీడలో దీర్ఘాలోచనలో పడిపోయిన అంజలిని చూసి సౌమ్య, నీరజ, రజని కలవరంగా ఒకరి నొకరు చూసుకున్నారు. అరగంట నుంచీ అంజలి అలా సమాధిలో కూర్చున్నట్టు ఉలుకు పలుకు లేకుండా కూర్చుంది. గలగలాపారే సెలయేరులా ఓ క్షణం కుదురుగా కూర్చొని అంజలిని చూడడం అదే మొదటిసారేమో వాళ్లకి కాస్త దిగులుగానూ, భయంగానూ కూడా ఉంది.

# ఇదో ప్రేమకథ

ఎమ్. నాగలక్ష్మి




"బుద్ధుడికి బోధి వృక్షం కింద జ్ఞానోదయమై పోయినట్టు దీనికి కాలేజ్ క్యాంపస్‌లో వేపచెట్టు కింద జ్ఞానోదయమైపోలేదు కదా..." రజని మాటలకి ఇంకోసారయితే పడీ పడీ నవ్వేసే వాళ్లేమో కానీ సౌమ్య, నీరజ ఈసారి విననట్టు కూర్చున్నారు అంజలివైపు చూస్తూ.

"మళ్లీ చెప్పవే..." అంజలి ఓ అయిదు నిమిషాల తర్వాత హఠాత్తుగా అంది సౌమ్య వైపు తిరుగుతూ.

"ఏం చెప్పను..."

"అదే నిన్నటి సంఘటన...."

సౌమ్య నుదురుకొట్టుకుంది. ఇప్పటికి అయిదుసార్లు చెప్పాను. మళ్లీ ఇంకోసారా?... అయినా అందులో థ్రిల్ అయిపోయేదేం ఉంది కనుక... అంజలి వల్ల ఇప్పటికే రెండు క్లాసులు మిస్సయ్యాయి.

"అంజలీ... క్లాసులు పోతున్నాయి పోదాం పదవే ప్లీజ్..."

"సౌమ్యా... నేను పడిపోయానే..." అంజలి కలలోలా అంది.

"ఎక్కడ" రజని, సౌమ్య, నీరజ కోరస్‌గా అడిగారు అంజలి ధోరణికి విస్తుపోతూ.

"ప్రేమలో"


"నిజంగా"

"ఎప్పుడు?"


"నువ్వు నిన్న స్కూటీమీంచి కింద పడ్డప్పుడు..."

"నేను కిందపడ్డప్పుడే నీకు ప్రేమలో పడ్డానికి ముహూర్తం కుదిరిందా?... ఇంతకీ ఎవరో

## అమ్మయ్య! బతికించాడు!



ఇంత కాలానికి సల్మాన్ ఖాన్ తన లేటెస్ట్ గర్ల్ ఫ్రెండ్ కాట్రీనా కైఫ్‌ను పెళ్లాడబోతున్నట్లు ప్రకటించాడు. ఈ చలికాలం లోపుగా సల్మాన్ పెళ్లాడేసి జీవితంలో స్థిరపడిపోతాట్ట. ఇండో-వెస్టర్న్ ముఖంతో కవులకు స్ఫూర్తినీయగల అందం కాట్రీనది. సల్మాన్, ఆమెను మహమ్మదీయుల పద్ధతిలో 'నిక్కా' చేసుకుంటాడట. ఎంతో మందికి నిరాశ కలిగించినప్పటికీ, ఇప్పటికైనా ఈ ఐడియా వచ్చినందుకు జనం లోలోపలే సంతోషిస్తు న్నారట. పాపం, ఐశ్వర్య కూడా రిలీఫ్‌గా ఊపిరి పీల్చుకునుంటుంది.



ఆ మందభాగ్యుడు..." సౌమ్య కసిగా అంది.

"అతనే... నువ్వు నిన్న నీ స్కూటీతో గుద్దేసిన హీరోహోండా హీరో..."

"ఆఁ..." రజని, నీరజ నోళ్లు తెరిచారు.

"నేను డాష్ ఇచ్చాను, కిందపడ్డాను... కాబట్టి ప్రేమలో, దోమలో పడితే నేను పడాలి నువ్వు పడ్డమేమిటీ..."

"అతన్ని. నువ్వు చూడలేదు కూడాను..." నీరజ సందేహం వ్యక్తం చేసింది...

"ప్రేమ గుడ్డిది..." రజని, నీరజ సందేహం తీరుస్తూ అంది.

"పిచ్చిది కూడా..." సౌమ్య ముగించింది.

"దీనికి నిజంగానే ఏదో అయిందని నాకు అనుమానంగా ఉందే..." రజని, నీరజ చెవిలో గుసగుసలాడింది.

"వేపచెట్టు కింద జ్ఞానోదయం కాదు.. గాలి సోకిందిలా ఉంది. వాళ్ల డాడీకి ఇన్‌ఫార్మ్ చెయ్యాలి..."

"షటప్..." అంజలి ఒక్కసారి అరిచింది.

"ఏమే... మీకు నేను పిచ్చిదానిలాగా కనిపిస్తున్నానా?... నిజంగానే నేను అతన్ని ప్రేమిస్తున్నాను..."

సౌమ్య మళ్లీ నుదురు కొట్టుకుంది ఏం చేయాలో తెలియక.

"నీకు అతను తెలుసా?"

"తెలియదు..."

"అతని పేరు తెలుసా?..."

"తెలియదు,,,"

"అతని ఊరేంటో... ఏం చేస్తాడో... ఒకవేళ పెళ్లయిపోయిందేమో ఏమైనా తెలుసా..."

"ఏమీ తెలియదు. కానీ అతనికి పెళ్లికాలేదు... అతను నాకోసమే పుట్టాడు..."

"ఓహో... ఇదెలా తెలుసో..." సౌమ్య వ్యంగ్యంగా అంది.

"నా సిక్స్త్ సెన్స్ చెప్తోంది..."

"నీ అయిదు సెన్స్‌లు సమంగా లేదని అసలే మాకు డౌట్‌గా ఉంది... ఇంకా ఈ సిక్స్త్ సెన్స్ ఒకట.." రజని, సౌమ్య, నీరజతో పాటు నవ్వేస్తూ అంజలి మొహం చూసి నవ్వు ఆపుకున్నారు.

"అంజలీ పొద్దుట్నించీ కాల్చుకు తింటున్నావు... నిజం చెప్పేస్తున్నా విను. నిన్న నేను డాష్ ఇచ్చిన వ్యక్తి నడివయసువాడు... నలభై యేళ్లవాడు. ఒకరో, ఇద్దరో పెళ్లాలు... ముగ్గురో, నలుగురో పిల్లలు ఉండి ఉంటారు."

"నువ్వు అబద్ధం చెపుతున్నావు సౌమ్యా... నాకు తెలుసు... అతనే నా కాబోయే భర్త. అతన్ని ఎలాగైనా వెతికి పట్టుకుని నా ప్రేమ ఫలించేలా చేయాలి నువ్వు...."

"అంజలీ... నన్ను నమ్మ... నిన్న కంగారులో, భయంతో అతనితో నేనేం మాట్లాడలేదు... ఆఖరికి అతనెవరో, పేరేమిటో కూడా తెలియదు... తప్పు నాదైనా కిందపడ్డ నన్ను హాస్పిటల్‌కు తీసుకెళ్లి ఫస్ట్ ఎయిడ్ చేయించి పక్కనున్న హోటల్లో కాఫీ ఇప్పించి పంపించాడు... మంచివాడు... అంతకంటే ఎక్కువ నాకేం తెలియదు... నన్ను నమ్మవే..."

"నమ్ముతున్నాను... ఇవాళ్టినుంచి అదే ప్లేసులో కాపలా కాసి అతన్ని ఎలాగైనా నా కోసం పట్టుకోవాలి. ఇంతకీ అతను ఎ ట ు ైె ప ు వెళ్తున్నాడనిపించింది..."

"కసాంయిగూడా..." సౌమ్యకి అయోమయంగా ఉంది అతే.

"కుషాంయిగూడా..." నీరజ సరిదిద్దింది.

"ఇవ్వాళ సాయంత్రం నాలుగ్గంటల నుంచే మనం అక్కడ కాపు కాద్దాం..."

"ప్లీజ్ అంజలీ... మేము ఎలాగైనా అతన్ని పట్టుకుంటాం కానీ నువ్వు రావద్దులే... అతన్ని కలుసుకుని... వివరాలు అన్నీ తెలుసుకుని వస్తాం..." సౌమ్య మాటలకి అయిష్టంగానే తలూపింది అంజలి.

"అంజలీ... నీ ప్రేమకీ... సిక్స్త్ సెన్స్‌కీ ఓ చిన్న పరీక్ష: అతని పేరేమై ఉంటుందో ఊహించు చూద్దాం..." రజని అల్లరిగా అంది.

"రాహుల్..." అంజలి తడుముకోకుండా, సీరియస్‌గా జవాబిచ్చింది.

"దీనికి కుఛ్... కుఛ్ అవుతోంది కాని పదండే... ఇంకాస్సేపు దీనితో ఉంటే మన మేమయిపోతామో..." నీరజ లేస్తూ అంది.

ఆ సాయంత్రం నుంచీ రెండురోజులు వరుసగా అంజలి కార్లో నాలుగునుంచి ఏడుదాకా బోస్ చౌరస్తాలో స్నేహితురాళ్లు ముగ్గురూ ఆ అనామకుడి కోసం రోడ్డుని కళ్లప్పగించి చూస్తూ గడిపారు.

మూడో రోజు సాయంత్రం మళ్లీ అక్కడికి చేరిన రజని విసుక్కుంది. "ఈ డబ్బున్న వాళ్లందరికీ ఇలాంటి జబ్బులుంటాయే...

ఫైనలియర్ డిగ్రీలో చదువుకోకుండా ఈ బీటేమిటి.."

"అంజలి అందరిలాంటిది కాదే... మనిషిని కాదు... మనస్సు చూసి ప్రేమించాలి అనుకుంటుంది... అందుకే అతను నాతో ప్రవర్తించిన తీరుని... అదే టైములో ఆస్పత్రిలో ఎవరికో 'ఎ' నెగెటివ్ రక్తం కావాలంటే గబుక్కున ముందుకు వచ్చాడు అనగానే అతడిని ఆరాధిస్తోంది... ఏది ఏమైనా ఒక్కటి మాత్రం నిజమే... నిజంగా అతనికి పెళ్లి కాకుండా ఉంటే... అన్నీ సవ్యంగా కుదిరితే అంజలి అతనికి సరైన జోడీ... ఇద్దరూ రతీ మన్మథుల్లా ఉంటారు..." ఇంకా ఏదో చెప్పబోతున్న సౌమ్య ఠక్కున నోరు మూసి, కళ్లు పెద్దవి చేసి కాస్త దూరంగా రోడ్డువారగా కారు పార్క్ చేసి దిగుతున్న ఓ వ్యక్తిని చూసింది.

"అతనే..." సౌమ్య మాటలు పూర్తి కాకుండానే రజని, నీరజ అటువైపు పరుగుతీశారు.

"హలో..."

"హలో.... మీరెవరో..."

"మేం తెలియదు మీకు... కానీ సౌమ్య తెలుసు కదా..." మెల్లిగా నడిచి వస్తున్న సౌమ్యని చూపించారు.

"హలో... ఎలా ఉన్నారు... కాలు నొప్పి తగ్గిందా..." నవ్వుతూ పలకరించాడు సౌమ్యని.

"వీళ్లు నా ఫ్రెండ్స్... నీరజ... రజని... ఆరోజు కంగారులో మీకు థాంక్స్ కూడా చెప్పలేదు... ఇవ్వాళ మళ్లీ మిమ్మల్ని ఇలా హఠాత్తుగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది..." మూడు రోజుల్నుంచీ అతనికోసం రోడ్డుమీద కాపలా కాస్తున్నామని చెప్పడానికి సిగ్గుపడింది సౌమ్య.

"ఏయ్... అలా హోటల్లో కెళ్లి కాఫీ తాగుతూ మాట్లాడుకుందామే..."

"నడవండి. నేనూ కాఫీ కోసమే ఇక్కడ ఆగాను..." అందరూ 'పూర్ణ' హోటల్‌లోకి ప్రవేశించారు.

"మెనీ థాంక్స్... ఆ రోజు ... నాకసలు కంగారు, భయంతో ఏమీ తోచలేదు.."

"అలాంటి పరిస్థితిలో ఎవరికైనా బుర్ర సరిగా పనిచేయదు లేండి..."

"మీపేరు..." రజని తనే చొరవగా మాట్లాడడం ప్రారంభించింది.

"రాహుల్..."

"ఆఁ... " రజని, నీరజ బాపురుకవ్వల్లా నోరు తెరిచారు.

"ఎందుకంత ఆశ్చర్యం?..." ఆశ్చర్యంగా చూశాడు రాహుల్ వాళ్లవైపు.

నీరజ, రజని ఠక్కున నోరు మూసారు... రాహుల్ తన గురించి చెప్తున్నాడు... రాహుల్ ఎం.బి.ఎ. చేశాడు. .. తండ్రిది పెద్ద వ్యాపారం... దాన్నే తండ్రితో పాటు చూసుకుంటూ ఉంటాడు..

"మీ గురించి చెప్పండి... మీరేం చేస్తున్నారు."

"మేం డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాం..." సౌమ్య అందరి గురించీ క్లుప్తంగా చెప్పింది. అందరూ కాఫీ తాగుతూ చాలాసేపు సరదాగా మాట్లాడుకున్నారు. "మీరోసారి మా అంజలిని కలవాలి..." సౌమ్య అసలు విషయానికొచ్చేసింది.

"అంజలి ఎవరు..."

"అంజలి మా ఫ్రెండ్... మీ గురించి విని మిమ్మల్ని చాలా ఆరాధిస్తోంది.... మీలాంటి మంచి వ్యక్తిని తప్పకుండా కలవాలి అనుకుంటోంది... మా అంజలిని చూసారంటే... అప్సరసే అనుకోండి..."

"మీరేం మనస్సులో పెట్టుకుని మీ అంజలి గురించి అంతలా చెప్తున్నారో కానీ... నేను బుక్కయిపోయాను.."

"ఏ కేసులో..." రజని ముందుకి వంగి కుతూహలంగా అడిగింది... ఆఖరికి ఇతనో డబ్బున్న క్రిమినల్ కాబోలు.

"ఐమీన్... నేనో అమ్మాయిని ప్రేమిస్తున్నాను..."

"ఎవరా అదృష్టవంతురాలు..." నిరాశ కమ్ముకున్న గొంతుతో నీరసంగా అడిగింది సౌమ్య.

"తెలియదు..."

"ఆఁ..." అందరి నోళ్లూ తెరుచుకుని మూసుకున్నాయి.

"ఎవరో... ఏంటో తెలియకుండా ఎలా ప్రేమిస్తున్నారు..." సౌమ్య సందేహం వ్యక్తం చేసింది.

"ఆ అమ్మాయి మంచి మనస్సు చూసి... ఐమీన్ ఆ అమ్మాయి గురించి విని... ఆ అమ్మాయి ఎవరో తెలుసుకునే ప్రయత్నంలోనే ఉన్నాను..."


"దొందుకు దొందే..." రజని, నీరజ చెవిలో గుసగుసలాడింది. ముగ్గురు ఫ్రెండ్స్ రాహుల్ దగ్గర సెలవు తీసుకుని బయటకి నడిచారు అంజలికి సమాచారం ఇవ్వాలనుకుంటూ.

0000

"ఏరా పద్మా... ఇలా ఊడి పడ్డావేమిటి చెప్పా పెట్టకుండా..." గంగాధరం తన చిన్ననాటి స్నేహితుడిని కౌగలించుకుని, ఆప్యాయంగా ఆహ్వానించాడు తన ఆఫీసు రూమ్‌లోకి.

"నిన్న నీకో కూతురుందని హఠాత్తుగా గుర్తుకొచ్చింది..." పద్మనాభం తను వచ్చిన పనికి ఉపోద్ఘాతం మొదలుపెట్టాడు.

"నీకో కొడుకున్నాడని నాకూ మొన్ననే గుర్తుకొచ్చింది..."



## ఇద్దరినీ వదలటం లేదు!

ఇటీవల ముంబయిలో ఓ క్లబ్‌లో బిపాశాబాసు తన బాయ్ ఫ్రెండ్ దీనోమోరియాతో డాన్సు చేస్తున్నదిట పరవశంతో. కాసేపయ్యాక ఆమె సెల్ ఫోన్ మోగింది. దీనో వెళ్లాడు, జాన్ అబ్రహామ్ వచ్చాడు డాన్సు చేసేందుకు. బిపాశ జాన్‌తో మునుపటికన్నా రెచ్చిపోయి మరింతగా అతన్ని హత్తుకుపోతూ డాన్సు చేసిందట. "చాలా తెలివి గల నటి, ఇద్దరిలో ఏ ఒక్కరినీ వదులుకోకుండా, జాగ్రత్త పడుతూ, ఇద్దరినీ సంతోష పెడుతున్నది" అనుకుంటున్నారట బాలీవుడ్ జనం, ఆమె తెలివికి ఆశ్చర్యపోతూ.

"మా అబ్బాయి నలకుబేరుడిలా ఉంటాడు..."

"మా అమ్మాయి రంభకేం తీసిపోదు..."

"మరయితే... వాళ్లిద్దరినీ ఓ ఇంటివాళ్లని చేసేద్దాం..."

"నాకభ్యంతరం ఏం లేదు... మీరందరూ రండి ఓసారి అమ్మాయిని చూసి లాంఛనంగా, ఫైనల్ చేసుకుందాం."

"ఓ చిన్న చిక్కుందిరా... మా అబ్బాయికి కాస్త బుద్ధిలోపం..."

"ఏంటీ... బుద్ధిలేని నీ కొడుక్కి నా కూతుర్ని ఇమ్మని అడగడానికి నీకు బుద్ధిలేదుట్రా..."

"అబ్బా కాస్త ఓపిగ్గా విను..." పద్మనాభం రాహుల్ గురించి చెప్పుకొచ్చాడు.

"మా అబ్బాయి వజ్రంరా... రెండు చేతుల్తో సంపాదిస్తున్నాడు... గుప్తంగా ఎన్నో దానాలు అవీ చేస్తుంటాడు. ఛారిటీ పిచ్చి... వాడిలాగే ఓ అమ్మాయి ఛారిటీ వర్క్ చేస్తుందిట పేరు బయటపడకుండా.. ఆ అమ్మాయి ఎవరో... ఏంటో తెలియకుండానే ఆ పిల్లనే పెళ్లి చేసుకుంటానంటూ పట్టుపడుతున్నాడు. అసలు ఆవిడ అమ్మాయో... అమ్మో... కూడా వీడికి తెలియదు.."

"మా అంజలికీ ఈ పిచ్చే ఉంది... ఛారిటీ కోసం అంటూ డాన్స్ ప్రోగ్రాములు అవీ ఇస్తుంది.. దాని దగ్గరున్న డబ్బులు అనాథాశ్రమాలకీ, బ్లైండ్ స్కూల్స్‌కి డొనేట్ చేసేస్తూ ఉంటుంది... ఒకవేళ మీవాడు ప్రేమించేది మా అంజలినే కాదు గదా.."

"ఏమో... కాకపోతే రిస్క్... ఒక్కటి మాత్రం చెప్పగలనురా. చేయిపట్టుకున్న అమ్మాయే తన రాధ అని నమ్మేంత ఉత్తముడు నా కొడుకు..."

గంగాధరానికి కూడా అంజలి ప్రేమకథ వాళ్ల క్లాస్‌మేట్స్ ద్వారా తెలిసినప్పటినుంచీ కాస్త దిగులుగానే ఉంది. కూతురు గబుక్కున ఎవర్నో తీసుకొచ్చి "నీ అల్లుడు డాడీ..." అంటుందేమో అని... అతనెవరో 'నో' అన్నాడు కాబట్టి సరిపోయింది... లేకపోతే -

"ఇదిగో మా అమ్మాయి.... నా ఎదురుగానే ఉంది..." గంగాధరం టేబుల్‌మీద ఉన్న అంజలి ఫొటోని అటువైపుకి తిప్పాడు. నవ్వుతూ, అలవోకగా ఒంగి ఓ చేత్తో పూలగుత్తిని పట్టుకున్న అంజలి బర్త్‌డే ఫొటో అది.

"మా అబ్బాయి ఎప్పుడూ... నా గుండెల్లోనే ఉంటాడురా..." పద్మనాభం షర్ట్ జేబులో ఉన్న పర్స్‌లోంచి రాహుల్‌వి అయిదారు ఫొటోలు తీశాడు.

"ఇది లేటెస్ట్..."

"ఎప్పుడో చిన్నప్పుడు చూశాను... పిల్లలిద్దరూ సీతారాముల్లా చక్కటి జోడీరా..."

" అబ్బాయి ఇక్కడ బిజినెస్ చూసుకుంటున్నాడని విజయవాడ వెళ్లిపోయాం... వచ్చినా, ఒకటో, రెండో రోజులు బిజినెస్ పనిమీద... తీరికే ఉండదు... ఇక్కడ ఉన్నప్పుడైనా మీరో కొసన... మేమో కొసన..."

"పద్మనాభం, గంగాధరం ఇద్దరి మనః పరిస్థితీ ఒకేలా ఉండడంతో ఇద్దరూ ఓ ఏకాభిప్రాయానికి వచ్చి మూడురోజుల తర్వాత తిరుపతిలో కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు."

పద్మనాభం ఆరోజు సాయంత్రమే రాహుల్‌ని నెలరోజుల క్రితమే పుట్టిన అక్కయ్య కొడుకుని చూద్దువుగానీ అంటూ విజయవాడ తీసుకెళ్లిపోయారు.


"ఏయ్ సౌమ్యా... అతనెవరో... నేనొక్కసారి చూడాలే... అతనిమీద ఇంకా గౌరవం పెరిగిపోయిందే... జస్ట్ ఓసారి కలుద్దాం... సాయంత్రం వెళ్దామా.."

సౌమ్య 'ఇరుక్కున్నాం దేవుడా' అన్నట్టు రజని, నీరజల వైపు నిస్సహాయంగా చూసింది.

"అతని ఎడ్రస్ తీసుకున్నామా ఏమిటి... అతను వేరే అమ్మాయిని ప్రేమిస్తున్నాను అనగానే వచ్చేశాం... మళ్లీ నీ కారు ఇస్తే రెండు, మూడు రోజులు బీట్ వేసి పట్టుకుంటాం..." రజని జవాబిచ్చింది.

## సైనికుడుగా రితిక్

ఎట్టకేలకు రితిక్ రోషన్ చేస్తున్న 'లక్ష్య' చిత్రం షూటింగులు ముగిశాయి. రెండు నెలల నిర్విరామకృషి తరువాత రితిక్ లడఖ్ నుంచి తిరిగొచ్చాట్ట ముంబయికి. ఇందులో రితిక్‌ది ఓ సైనికుడి పాత్ర. గతంలో తను చేసిన తప్పులకు పశ్చాత్తాపపడుతున్న రితిక్, ఇప్పుడు ఏడాదికి ఒకటి రెండు చిత్రాల్లోనే చేస్తానంటున్నాడు. శాద్ అలీ నిర్మిస్తున్న చిత్రంలోనూ, అటు తరువాత తండ్రి రాకేశ్ రోశన్ చిత్రంలోనూ చేస్తాడని తాజా వార్త.



అంజలిని ఫ్రెండ్స్ మీద అపనమ్మకంగానే ఉంది... వాళ్లు నిజంగా అతన్ని కలిశారా... కథ అల్లి చెప్పేరా అని... కానీ వాళ్లు అమ్మ, అన్న, చెల్లి, తమ్ముడు, నాన్న అంటూ అందరి పేరునా వరుసగా తోడులు పెట్టుకోవడంతో నమ్మక తప్పలేదు.

"తమ్ముడి మొక్కు అంటూ అమ్మా, నాన్నా తిరుపతి ప్రయాణం పెట్టాలే... వచ్చే లోపల అతని ఎడ్రస్ తెలుసుకోండి... నాలుగైదు రోజుల తర్వాత వెళ్దాం.."

"అమ్మయ్య" హాయిగా ఊపిరి పీల్చుకున్నారు సౌమ్య, నీరజ.

***

తిరుపతి చేరిన అంజలి అక్కడ అప్పటికే వచ్చేసిన ఇద్దరత్తయ్యల, పెదనాన్న, బాబాయిల ఫ్యామిలీలు చూసి ఆశ్చర్యపోయింది... ఇంతమందీ రావడానికి కారణం ఏంటో అని ఆరా తీయాలనుకుంటుండగానే అందరూ అంజలిని లాక్కుపోయి తలంటుపోసి పెళ్లికూతుర్ని చేసేశారు... అంజలికి అయోమయంగా ఉన్నా "దేవుడి నిర్ణయం ఇదే కాబోలు" అని సరిపెట్టుకుంది. ఎలాగూ అతను వేరే అమ్మాయిని ప్రేమిస్తున్నాడు... అలాంటప్పుడు ఎవరైతే ఏం... అంజలి ఓ గంటలో గౌరీపూజకి సిద్ధమైపోయింది.

విజయవాడ నుంచి తిరుపతి అంటూ తీసుకొచ్చిన రాహుల్‌ని పెళ్లికొడుకుని చేసేశారు పద్మనాభం బంధువులు. రాహుల్, తండ్రి తన పెళ్లికోసం చేసిన ఏర్పాట్లు చూసి అవాక్కైపోయాడు... అడకత్తెరలో పోకలాంటి స్థితి ఆ అమ్మాయి ఎవరో తెలియదు... అందుకని గట్టిగా పెళ్లి కాన్సిల్ అనడానికి లేదు... ముందు నుయ్యి... వెనకగొయ్యిలా ఉంది. పదిమందిలోనూ పరువు తీయడనే ధీమాతోటిగా ఇన్ని ఏర్పాట్లూ జరిగి బంధువులు అందరూ వచ్చేలా చూశారు అని సణుక్కుంటూనే పెళ్లి కొడుకైపోయాడు రాహుల్.

"బిజినెస్‌లో చేరినప్పటినుంచీ ప్రతి ఏటా నీ కళ్యాణం చేయిస్తున్నందుకు నా కళ్యాణం ఇలా చేయిస్తున్నావా శ్రీనివాసుడా..." అని దేవుడినోసారి తిట్టుకుని అంతలోనే లెంపలు వాయించుకున్నాడు అపరాధం కాయి తండ్రీ అనుకుంటూ. అసలు అంజలికి కానీ, రాహుల్‌కి కానీ ఎవర్నీ అడిగే, నిలదీసే అవకాశమే లేకుండా పొద్దున్న ఎనిమిది గంటలకి కొండపైకి చేర్చి పదకొండు గంటలకల్లా దంపతుల్ని చేసేసి ఊపిరి పీల్చుకున్నారు పద్మనాభం, గంగాధరం.

రాహుల్ పీటలమీద తన పక్కనే కూర్చున్న అంజలిని చూసి "ఫరవాలేదు పిల్ల చాలా అందగత్తె" అనుకుని తృప్తిపడ్డాడు.

అంజలి రాహుల్‌ని ఓరకంటితో చూసి నాన్న సెలక్షన్ నాకు ధీటుగానే ఉంది అనుకుంది. సాయంత్రం అలిమేలు మంగాపురం, కింద తిరుపతి చూసుకుని చెన్నై చేరుకున్నారు... మర్నాడు ఊటీ చేరుకున్నారు పద్మనాభం, గంగాధం ఫ్యామిలీలతో సహా... పెళ్లికి వచ్చిన కొద్దిపాటి చుట్టాలు తిరుపతి నుంచే ఎవరిళ్లకి వాళ్లు వెళ్లిపోయారు... ఊటీలో ఫస్ట్ నైట్‌కి ఏర్పాట్లు జరిగాయని అర్థమయింది రాహుల్‌కి, అంజలికి.

***

చక్కగా అలంకరించిన గదిలో మంచంమీద అటు చివర రాహుల్, ఇటుచివర అంజలి కూర్చున్నారు... మల్లెపూలు, అగరొత్తులు, సెంట్ల పరిమళాలు గదిలో నలువైపులా మత్తెక్కించేలా అలుముకున్నాయి. ఇద్దరికీ ఏం మాట్లాడాలో తోచడం లేదు...

"కొండకొచ్చేవరకూ నా పెళ్లి అని నాకే తెలియదు... పెద్దవాళ్లు ఎందుకిలా దాచి గబగబా చేశారో అర్థం కావడం లేదు..."

"మీకూ తెలియదా?... నాకూ తెలియదు నా పెళ్లని..." రాహుల్ అయోమయంగా చూశాడు అంజలివైపు.

"ఎందుకని..."

"అదే నేనూ ఆలోచిస్తున్నాను..."

"భార్యాభర్తల మధ్య దాపరికాలు ఉండకూడదంటారు...నా వైపు నుంచి బహుశా ఓ కారణం ఉంది... నేనో అమ్మాయిని ప్రేమించాను."

అంజలి మొహం వాడిపోయింది. "మరి... మరి... ఆ అమ్మాయి... ఆ అమ్మాయినెందుకు పెళ్లి చేసుకోలేదు..."

"ఆ అమ్మాయిని చూడలేదు నేను.. తనెవరో తెలుసుకుందామనుకునే లోపలే ఈ పెళ్లి జరిగిపోయింది... చూడని అమ్మాయిని ఎలా ప్రేమించానూ అంటే... నా జర్నలిస్ట్ ఫ్రెండ్ రాజు ద్వారా విన్నాను... ఛారిటీ వర్క్ చేస్తుంది ఆ అమ్మాయి.... దానికోసం డాన్స్ ప్రోగ్రాములు అరేంజ్ చేస్తుంది... ఆ అమ్మాయి డాన్సరే కానీ... ఎప్పుడో కానీ స్టేజి పెర్ఫామెన్స్ ఇవ్వరుట.. పబ్లిసిటీ ... తనపేరు అందరి నోళ్లలో నానడం ఇష్టం ఉండదుట ఆ అమ్మాయికి... ఆ అమ్మాయి ఎవరో చూడకపోయినా రాజు చెప్పింది విని అలాంటి అమ్మాయిని ... ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకున్నాను. ఏది ఏమైనా అంజలీ నువ్వు నా అర్ధాంగివి... నీ స్థానం పూర్తిగా నీదే... కానీ కొన్నాళ్లు నేను సర్దుకునే వరకూ మనం కాస్త దూరంగా..."

"ఆ అమ్మాయి పేరేమిటి?..." అంజలి కొంచెం రాహుల్ దగ్గరికి జరుగుతూ కుతూహలంగా అడిగింది.

"పేరు తెలియదు కానీ... మొన్న ఫిబ్రవరి పదహారున బ్లైండ్ స్కూల్ కోసం వాళ్ల



ఆడిటోరియంలో డాన్స్ చేసింది అని తెలిసింది... ముందుగా నాకు తెలియలేదు... తెలిస్తే బహుశా అప్పుడు ఆ అమ్మాయిని చూసి, మాట్లాడి ఉండేవాడినేమో..."

"అక్కడ... ఆ రోజు డాన్స్ చేసింది నేనే.." అంజలి సిగ్గు పడుతూ అంటూంటే రాహుల్ సంభ్రమంగా చూశాడు... 'నిజమా' అంటూ అంజలి చేతులు, మొహం, మెడ ముద్దులతో ముంచెత్తేశాడు... ఎర్రమందారంలా ఎర్రబారిన బుగ్గల్ని దాచుకుంటూ, సిగ్గుగా అంజలి రాహుల్ నుంచి విడివడి పక్కకి జరిగింది.

"మనస్సుని చూసి ప్రేమించే మీలాంటి భర్త దొరకడం నా అదృష్టం... కానీ... కానీ... నేనూ మీలాగే ఒకర్ని ప్రేమించాను..." రాహుల్ మొహం వివర్ణమవడం గమనించకుండా అంజలి తల వంచుకుని చెప్పుకుపోతోంది.

"మీ మనస్సు విప్పి చెప్పారు... అందుకే నేనూ చెప్పాలనుకుంటున్నాను... అచ్చం మీలాగే అతన్ని కూడా నేను మనస్సు చూసి ప్రేమించాను... అతనెవరో ఎప్పుడూ చూడలేదు... పెళ్లికూడా చేసుకోవాలనుకున్నాను... కానీ అతను వేరే అమ్మాయిని ప్రేమిస్తున్నాడని తెలిసింది.

"అది నీకెలా తెలుసు..."

"మా సౌమ్య కనుక్కుంది..."

"సౌమ్య... సౌమ్య... నా హీరో హోండాని డాష్ ఇచ్చిన అమ్మాయి కాదు గదా..."

"అంటే... మీరే... ఆ హీరో హోండా ఓనరా..." అంజలి సంతోషంతో తల మునకలవుతూ అంది.

"అవును... నీ హీరోని కూడా నేనే..."

"ఇందాక కొన్నాళ్లు దూరంగా ఉందామన్నారుగా..." తనని బంధించబోతున్న రాహుల్‌కి దొరక్కుండా ఎడంగా జరుగుతూ అంది అంజలి.

"ఇప్పుడింక... ఒక్కక్షణం కూడా ఆగలేను..."

"వెంకట రమణా... వడ్డీ కాసులవాడా... నిన్ను ఇందాక అనవసరంగా తిట్టుకున్నాను. .. నా కళ్యాణం ఇంత థ్రిల్లింగ్‌గా చేసిన నీకు కళ్యాణం చేయిస్తా తండ్రీ..." మనస్సులోనే ఏడుకొండలవాడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ ఫస్ట్ నైట్ ప్రోగ్రాంకి రెడీ అయిపోయాడు రాహుల్.

ముచ్చటైన ఆ జంట మురిపాలు చూడలేక చందమామ సిగ్గుతో మబ్బుల వెనక్కి తప్పుకున్నాడు.

మర్నాడు నవ్వుతూ, తుళ్లుతూ తృప్తినిండిన మొహాలతో కళకళలాడిపోతున్న రాహుల్‌నీ, అంజలినీ చూసి ఆనందంతో మురిసిపోయారు పద్మనాభం, గంగాధరం.

వారంరోజులు ఊటీలో హనీమూన్ జరుపుకుని మళ్లీ తిరుపతి వెళ్లి దేవుడి కళ్యాణం చేయించి హైదరాబాద్ చేరుకున్నారు అంజలీ, రాహుల్. హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఏర్పాటయిన రిసెప్షన్‌కి వచ్చిన సౌమ్య, నీరజ, రజని అంజలీనీ, రాహుల్‌ని దంపతులుగా చూసి ఆశ్చర్యపోతూనే.. ఆనందంగా అభినందించారు 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అంటూ.

'హేట్సాఫ్ టూ యువర్ సిక్త్ సెన్స్ .... మొత్తానికి అనుకున్నది సాధించావే..' సౌమ్య అంజలి చేతులూపేస్తూ అంది.

"నీ సిక్స్త్ సెన్స్‌తో మాక్కూడా మంచి మొగుళ్లని చూడవే..." రజని ఆశగా అడిగింది.

"అమ్మా... ఆశ... దోశ... అప్పడం... నా సిక్స్త్ సెన్స్ నాకే పనిచేస్తుంది మీ సెన్స్‌లన్నీ ఉపయోగించి మీ మొగుళ్లని మీరే వెతుక్కోండి..." ఆటపట్టిస్తున్నట్టు అంజలీ అంటూంటే అందరూ కిలకిలా నవ్వుకున్నారు. ■